9

# "సమస్తమును ప్రభువు నామమున చేయుడి"

ప్రతినెల మన బ్యాంకు ఖాతానుండి డబ్బులు కారు ఇన్సురెన్సు కంపెనీకి పంపబడుతుంటాయి. నేను ఎన్నడు కంపెనీకి చెక్కు వ్రాయలేదు. ఇన్సూరెన్సు కంపెనీ మీరు డబ్బులు చెల్లించవలసియున్నదని ఎన్నడు నాకు చెప్పలేదు. బ్యాంకు వారు ఎన్నడు ధనము పంపబడుచున్నదని నాకు తెలుపలేదు. అయినప్పటికి, ఈ ధనమునకు సంబంధించిన బదలాయింపు ఏదీ అనైతికము కాదు. లేదా అక్రమము కాదు, ఎందుచేతననగా నా ఖాతా నుండి ఇన్సురెన్సు కంపెనీకి డబ్బులను చెల్లించుటకు బ్యాంకునకు నేను సంతకము చేసి అనుమతినిచ్చిన పత్రం బ్యాంకువారి వద్ద ఉంది. నేను లిఖిత పూర్వకమైన అనుమతిని యిచ్చితిని గనుక ఖాతాలో నా డబ్బు కంపెనీకి పంపబడుతుంది. సరియైన పత్రాలమీద నా సంతకం లేకుండా నా ఖాతానుండి ధనమును తీసి, ఎవనికైనను పంపు అధికారము బ్యాంకునకు లేదు. నా ధనము నా పేరు మీద యితరులకు చెల్లించుతుంది, అనగా నా అధికారముచే మరియు కేవలము నా అధికారముచే *మాత్రమే.*

యేసు అధికారము క్రైస్తవుని జీవితంలో యిదే మాదిరి ప్రక్రియ ద్వారా వర్తింపజేయబడుతుంది. మనము విశ్వసించి మరియు చేయు ప్రతి విషయముతో కూడి యున్నవి. "ప్రభువు యొక్క నామమున" సమస్త విషయములు చేయబడుటను గూర్చి మాట్లాడుటచే యేసు అధికారమును గూర్చి క్రొత్త నిబంధన నొక్కి చెప్పుచున్నది.

## "ప్రభువు నామమునందు" రక్షణ

క్రైస్తవ విశ్వాసము యొక్క ఆచరణలు మరియు నమ్మకములకు సంబంధించి యేసు సమస్త అధికారమును కలిగియున్నాడు. తన తండ్రి యొద్దకు ఆరోహణమగుటకు ముందు, యేసు ఈలాగు చెప్పెను, "పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది" (మత్తయి 28:18) యేసు మరియు ఆయన శిష్యులు, ఆయన ద్వారా మాత్రమే రక్షణ వచ్చునని ప్రజలు అంగీకరించునట్లు చెప్పుటకు, ఈ బోధ అవసరమని అర్థము చేసుకొనిరి. ఆయన అధికారముచే రక్షణను గూర్చి మరియు క్రీస్తు నందు నిత్యజీవమును ఎట్లు పొందుదుమో వారు బోధించిరి.

ఆయన శిష్యులు ఎట్లు ఆ అధికారమునకు స్పందించవలెనో దానిని గూర్చిన ఆజ్ఞలతో సమస్త అధికారము కలిగియుండుటకు యేసు తన అధికారమును పేర్కొనెను:

> … పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. *కాబట్టి మీరు వెళ్లి,* సమస్త *జనులను శిష్యులనుగా* చేయుడి; తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి *బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి.* ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:18-20; నొక్కి చెప్పింది నాది).

"కాబట్టి" అను పదము తక్కిన లేఖన భాగము నందు పేర్కొన్న సమస్తమునకు గల యేసు అధికారముతో సంబంధము కలుగజేయుచున్నది. ఈ లేఖన భాగము యొక్క ప్రాథమికమైన ఉద్దేశము *శిష్యులను తయారుచేయుటయై* యున్నది. (ఆయన మాటలో వున్న గ్రీకు క్రియావాచకము యొక్క అర్థము ఇదియైయున్నది.) శిష్యులను తయారుచేయు పద్ధతులు మూడు ఇతర క్రియావాచకములచే పేర్కొనబడెను. క్రియావాచకము యొక్క రూపములు ముఖ్యమైన క్రియావాచకమును వివరించును. యేసు అనుచరులు వెళ్ళవలసియున్నది; తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ నామమున బాప్తిస్మము ఇయ్యవలెను; మరియు యేసు ఆజ్ఞాపించినవన్నియు బోధించవలెను. సమస్త అధికారమును కలిగియున్న యేసు, ఈ సంగతులు గైకొనమని వారికి చెప్పెను. శిష్యులను తయారు చేయుటలో వారి యొక్క ప్రయత్నములు, బాప్తిస్మమునకు వారి పిలుపు మరియు వారి బోధ, అటువంటి ఇతర ప్రయత్నములన్నిటిపై నిలచియుండుట ఆయన అధికారమును బట్టియైయున్నది.[1]

యేసు అధికారమునకు మరియు రక్షణను అనుగ్రహించుటకు మధ్యగల సంబంధము క్రొత్త నిబంధన లేఖన భాగముల యందు కనుగొనబడును. ఆయన సిలువవేయబడుటకు ముందు రాత్రి, ఆయన చేసిన వీడ్కోలు ప్రసంగమునందు తన శిష్యులకు, దేవుని యొద్దకు ఆయన మాత్రమే ఏకైక మార్గమైయున్నాడని యేసు ప్రకటించెను: "నేనే మార్గమును, సత్యమును, జీవమును, నాద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" (యోహాను 14:6). పౌలు కొరింథీయులకు తాను మరియు క్రీస్తుతో పనిచేసినవారు "దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై" యున్నాము అని చెప్పెను. క్రీస్తు పక్షముగా, ఆయన ప్రజలను దేవుని అంగీకరించి, రక్షింపబడమని అభ్యర్థించెను, "దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము" (2 కొరింథీయులకు 5:20).

క్రీస్తు అధికారమును గూర్చిన పూర్తి నిర్వచనము అపొస్తలుల కార్యములు 4వ అధ్యామము నందు కనుగొందుము, అక్కడ పేతురు కుంటి వానిని స్వస్థపరచుటను సమర్థించుకొనెను మరియు తరువాత యేసును గూర్చిన బోధ పక్షమున వాదించెను.

> పేతురు పరిశుద్ధాత్మతో నిండినవాడై యిట్లనెను – ప్రజల అధికారులారా, పెద్దలారా, ఆ దుర్బలునికి చేయబడిన ఉపకారమునుగూర్చి వాడు దేనివలన స్వస్థత పొందెనని నేడు మమ్మును విమర్శించుచున్నారు. గనుక మీరందరును, ఇశ్రాయేలు ప్రజలందరును తెలిసికొనవలసిన దేమనగా, మీరు సిలువవేసినట్టియు, మృతులలోనుండి దేవుడు లేపినట్టియు, *నజరేయుడైన యేసుక్రీస్తు నామమునే* వాడు స్వస్థతపొంది మీ యెదుట నిలుచుచున్నాడు. ఇల్లు కట్టువారైన మీరు తృణీకరించిన రాయి ఆయనే; ఆ రాయి మూలకు తలరాయి ఆయెను *మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను* (అపొస్తలుల కార్యములు 4:8–12; నొక్కి చెప్పింది నాది).

దేవాలయము వద్ద ఉన్న కుంటివాడైన భిక్షగానుని (అపొస్తలుల కార్యములు 3:1–10 చూడు) స్వస్థపరచు శక్తిని, అధికారమును పేతురుకు యేసు యిచ్చియుండెను గనుక అతనిని స్వస్థపరచెను, అద్భుతమును గూర్చి ఏదైతే నిజమో, దానిని అనుసరించి బోధించిన రక్షణ కూడ అంతే నిజము (అపొస్తలుల కార్యములు 3:11–26). అప్పుడు అపొస్తలుల కార్యములు

4:1–22 వచనములయందు గల విచారణ వాస్తవానికి పేతురు ఏమిచేసెనో దానిని గూర్చి కాదు గాని యేసు యొక్క అధికారమును గూర్చియైయున్నది. ఇక్కడ మనము మత్తయి 28:18–20 వచనాలయందు గల నియమమును వర్తింపజేయుటను చూతుము. అపొస్తలులు తెలియజేసిన రక్షణ తమకు తాము కలుగజేయుటకు వారు వాగ్దానము చేసినదేదో కాదు – గాని అది క్రీస్తు నామమున – లేదా అధికారముచే వారు తెలియజేసినదై యున్నది.

అపొస్తలుల కార్యములు 2 నందు "మారుమనస్సుపొంది, ... ప్రతివాడు *యేసుక్రీస్తు నామమున* బాప్తిస్మము పొందుడి" అని పేతురు చేసిన ప్రసంగమునకు అనుకూలముగా స్పందించిన ప్రజలకు చెప్పెను (అపొస్తలుల కార్యములు 2:38; నొక్కి చెప్పింది నాది). అపొస్తలుల కార్యములు 3వ అధ్యాయము నందు కుంటివాడు స్వస్థపరచబడినప్పుడు (అపొస్తలుల కార్యములు 4 మరియు 5 అధ్యాయాల యందు సమస్యకు దారి తీసెను), పేతురు అతనిని "నజరేయుడైన *యేసుక్రీస్తు నామమున* నడువుమని" ఆజ్ఞాపించెను (అపొస్తలుల కార్యములు 3:6; నొక్కి చెప్పింది నాది). పేతురు మరియు యోహానులను హింసించిన యూదా నాయకులు యేసు అధికారమును గూర్చి వారు ఏమైతే చెప్పుచున్నారో దానిని వారు అర్థము చేసుకొనిరి. వారు అపొస్తలులను "మీరు *యేసు నామమును* బట్టి యెంత మాత్రమును మాటలాడకూడదు, బోధింపను కూడదని వారికాజ్ఞాపించిరి" (అపొస్తలుల కార్యములు 4:18; నొక్కి చెప్పింది నాది; 5:40 చూడు). ఈ హింస నొందిన సమయము తరువాత శిష్యులు ప్రార్థనలో కూడినప్పుడు "*నీ పరిశుద్ధాత్మ సేవకుడైన యేసు నామము* ద్వారా సూచక క్రియలును మహత్కార్యములను చేయుటకును ..." అనునది వారి యొక్క విన్నపమైయున్నది (అపొస్తలుల కార్యములు 4:30; నొక్కి చెప్పింది నాది).

బాల్యదశలో ఉన్న సంఘము రోమాసామ్రాజ్యమంతటను ఎదుగుచుండగా మరియు విస్తరించుచుండగా యేసు అధికారమును గూర్చి విన్నవించుట కొనసాగెను. అపొస్తలుల కార్యములు 8వ అధ్యాయమునందు, సమరయులకు ఫిలిప్పు సువార్త ప్రకటించినప్పుడు, పెంతెకొస్తు దినము నాడు పేతురు మరియు ఇతర అపొస్తలులు చేసినలాగే ఈయన "*ప్రభువైన యేసునామమున* బాప్తిస్మము పొందుడి" అని వారిని ఆహ్వానించెను (అపొస్తలుల కార్యములు 8:16; నొక్కి చెప్పింది నాది). అపొస్తలుల కార్యములు 9వ అధ్యాయమునందు, యెరూషలేము సంఘము యెదుట సౌలు మార్పుచెందుటను బర్నబా సమర్థించినప్పుడు, పౌలు "*యేసు నామమును* బట్టి ధైర్యముగా బోధించెను" గనుక పౌలు నమ్మదగినవాడని బర్నబా చెప్పెను (అపొస్తలుల కార్యములు 9:27; నొక్కి చెప్పింది నాది).

యేసు అధికారమును గూర్చిన ప్రశ్న అపొస్తలుల కార్యములు 10 మరియు 11 అధ్యాయాలయందు కూడ గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకొనెను, మొట్ట మొదటి సారిగా, సువార్త విని మరియు స్పందించిన వారు అన్యులైనప్పుడు వారికి రక్షణను అనుగ్రహించుటకు పేతురుకు ఏ అధికారము కలదు? అతడు యూదేతరులతో సహవాసము చేయకూడని మరియు "నిషిద్ధమైనది అపవిత్రమైనది ఏదైనను"[2] ఎన్నడు తినని యూదుడైయున్నాడు (అపొస్తలుల కార్యములు 10:14; 28 వచనం చూడు). అతడు ఎట్లు కొర్నేలీలాంటివానితో సహవాసము చేయును? యెరూషలేము సంఘమునందున్న కొందరు పేతురు అట్లు చేసెనని వినినప్పుడు ఆ ప్రశ్నను అడిగిరి (అపొస్తలుల కార్యములు 11:1–18). సమాధానమును అపొస్తలుల కార్యములు 10:44–46 వచనాలయందు కనుగొందుము. పరిశుద్ధాత్ముడు

కొర్నేలీ మరియు అతని యింటివారిపై వచ్చెను, మరియు వారు భాషలు మాట్లాడగలిగిరి.[3] ఇదే కార్యం అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయము నందు అపొస్తలులకు సంభవించెను. దీనిని చూచుటచే, దేవుడు అన్యజనుల మధ్య పనిచేయుచున్నాడని పేతురు గుర్తించెను. ఈ కారణముచే, ఎవ్వరును వారిని బాప్తిస్మము పొందుటకు మరియు సంఘములో చేర్చబడుటకు నిషేధించకూడదు (46, 47 వచనాలు) అందుచేత, "*యేసు నామమందు* వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను" (48 వచనం; నొక్కి చెప్పింది నాది).

యేసు అధికారముచే పౌలు రోమా సామ్రాజ్యములోని అన్యుల ప్రపంచమునకు అద్భుత క్రియలు చేయుటచే మరియు రక్షింపబడవలెనని ప్రజలకు పిలుపు నిచ్చుటచే, సువార్తను తీసుకొనిపోయెను. ఫిలిప్పీ పట్టణములో చిన్నదానికి పట్టిన దయ్యమును ఆయన ఈలాగు చెప్పుటచే వెళ్ళగొట్టెను, "నీవు ఈమెను వదలిపొమ్మని *యేసుక్రీస్తు నామమున* ఆజ్ఞాపించుచున్నాను" (అపొస్తలుల కార్యములు 16:18; నొక్కి చెప్పింది నాది). అపొస్తలుల కార్యములు 19వ అధ్యాయమునందు క్రీస్తు బాప్తిస్మమును కాకుండ యోహాను బాప్తిస్మమును పొందినవారిని ఎదుర్కొనెను. ఇంకను వాక్యమును బోధించిన తరువాత, "ప్రభువైన *యేసు నామమున* బాప్తిస్మము పొందిరి" (5వ వచనం; నొక్కి చెప్పింది నాది). కొరింథీ సంఘములోని సమస్యను పౌలు పరిష్కరించుచుండగా "పౌలు నామమున" వారు బాప్తిస్మము పొందలేదని సహోదరులకు పౌలు జ్ఞాపకము చేసెను (1 కొరింథీయులకు 1:13). ఆయన ఇంకను ముందుకు వెళ్ళి పౌలు నామమున బాప్తిస్మము పొందితిమని చెప్పకుండునట్టు వారిలో అనేకులకు ఆయన బాప్తిస్మము నియ్యలేదని సంతోషముగా చెప్పెను (1 కొరింథీయులకు 1:14, 15). క్రీస్తు నామములోనికి వారు బాప్తిస్మము పొందిరను సత్యమును గూర్చి ఆయన పత్రికను చదువు ప్రజలు ఆలోచించవలెనని ఆయన ఉద్దేశించెను. తదుపరి, కొరింథీయులు తమ లోకము యొక్క పాపస్థితినుండి ఎట్లు రక్షింపబడిరో జ్ఞాపకము చేసుకొనుమని పౌలు కొరింథీయులను అభ్యర్థించగా, యేసు అధికారమునకు స్పందించుటలో వారు ఏమి చేసిరో ఆయన వారికి జ్ఞాపకము చేసెను. "... ప్రభువైన *యేసుక్రీస్తు నామమునకు* ... మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (1 కొరింథీయులకు 6:11; నొక్కి చెప్పింది నాది).

విశ్వాసులు యేసు నామమున తప్ప మరియే ఇతర నామము యొక్క అధికారము క్రింద పనిచేయు హక్కును కలిగిలేరని – కనీసము కేఫా (పేతురు), అపొల్లో, లేదా పౌలు మీదను కాదని – పౌలు స్పష్టము చేసెను (1 కొరింథీయులకు 1:10–13 చూడు). అట్టి ప్రసిద్ధిచెందిన మానవుల యొక్క నామములను ధరించుటకు నిషేధించబడినట్లయితే, ఏ అధికారమును బట్టి నేటి ప్రజలు మానవుల నామములను ధరించుచున్నారు.

ఆది క్రైస్తవులు యేసు అధికారమును సూక్ష్మముగా యెరిగినవారై యున్నారు. మరియు వారు చేసిన ప్రతిదానిని ఆ యేసు అధికారమును ఆధారము చేసుకొనిరి. వారు చేయు సంగతులు "ప్రభువు నామమున" అని చెప్పినప్పుడు, వారు ఆయనయందు విశ్వాసముంచుచున్నామని ఊరకనే చెప్పలేదు. అంతకంటే ఎక్కువగా, నా పేరున ఇన్సురెన్సు కంపెనీకి చెల్లించు పైకమునకు నా ఖాతాగల బ్యాంకు అనుసరించు నియమానుసారమును అనుసరించే ఆది క్రైస్తవులు ప్రవర్తించుచుండిరి. పరలోకమునందు బంధించబడిన మరియు విప్పబడిన సంగతులను బోధించుటకు యేసు వారిని ఆ పనికి పంపించెను (మత్తయి 16:19;

18:18; 28:19, 20). వారు ఏమైతే బోధించుచున్నారో దానికి ఆయన ఆమోదము కలదని చూపించుటకు వారికి శక్తి ఇవ్వబడెను (హెబ్రీయులకు 2:3, 4 చూడు). అందుచేత, వారు రక్షణను గూర్చిన వాగ్దానమును అందించిరి – వారి యొక్క స్వయ అధికారమును బట్టి కాదు, గాని ఆయన యొక్క అధికారమును బట్టియే.

## "ప్రభువు నామమున" సంఘ కార్యక్రమములు

యేసు అధికారముచే మాత్రమే పాపులకు రక్షణ బహుమానము అనుగ్రహించబడెను. ఒక వ్యక్తి కేవలము సర్వాధికారముగల యేసుచే, యేర్పాటు చేయబడిన నియమములను అతడు నెరవేర్చుట ద్వారా మాత్రమే రక్షింపబడగలడు. అదే అధికారము రక్షణ తరువాత క్రైస్తవ జీవితములకు వర్తించును. ప్రత్యేకమైన పనులకు మరియు రక్షణను అనుగ్రహించుటకు క్రొత్త నిబంధన వాడబడిన "నామమున" అనే భాషా ప్రయోగమే క్రైస్తవ పనులకు కూడ ఉపయోగించబడెను.

పౌలు కొరింథీయులను వారి యొక్క గుంపులు గుంపులుగా విడిపోవు తత్వమును, గద్దించెను, "ప్రభువైన *యేసు క్రీస్తు* పేరిట" అని పిలుచుటను అంగీకరించుమని పిలుపు నిచ్చెను (1 కొరింథీయులకు 1:10; నొక్కి చెప్పింది నాది). అదే విధంగా ఆయన వారికి తన తండ్రి భార్యతో అక్రమ సంబంధము పెట్టుకొనిన మనుష్యుని ఎదిరించుమని చెప్పెను, ఆయన వారికి *"ప్రభువైన యేసు క్రీస్తు నామమున"* ఆ మనుష్యుని సాతానుకు అప్పగించుడని చెప్పెను (1 కొరింథీయులకు 5:4; నొక్కి చెప్పింది నాది). ఎఫెసీయులకు 5:17–20 నందు, పాత పాప జీవితముతో మరల జీవించుటను పౌలు విభేదించెను.[4] ఆయన ఎఫెసీయులను దేవునికి దగ్గరగా వుండుడని మరియు ఆయన ఆత్మతో నింపబడమని ఆజ్ఞాపించెను. ఆయన ఆజ్ఞలలో ఒక ఆజ్ఞ, "మన *ప్రభువైన యేసుక్రీస్తు పేరట* సమస్తమును గూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి" (20వ వచనం; నొక్కి చెప్పింది నాది).[5] థెస్సలోనీకలో వున్న సంఘము ఇదే విధమైన ఆజ్ఞను పొందెను. "మా వలన పొందిన బోధన ప్రకారము కాక అక్రమముగా నడుచుకొను బద్ధకస్తులైన సహోదరులును" ఎదుర్కొన్నాడు (2 థెస్సలొనీకయులకు 3:6). *"ప్రభువైన యేసుక్రీస్తు పేరట"* అట్టి సహోదరుల నుండి దూరముగా తొలగిపోవలెనని పౌలు థెస్సలొనీకయులకు ఆజ్ఞాపించెను (నొక్కి చెప్పింది నాది).

సంఘములో ఏమైతే జరుపబడవలెవనో దాని కొరకై యేసు యొక్క అధికారమును క్రైస్తవులు కలిగియుండవలసిన అవసరతను క్రొత్త నిబంధన క్రమము తప్పకుండా తెలియజేయుచున్నది. ఆ సత్యమును గూర్చిన అత్యంత సమగ్రమైన మాట కొలొస్సయులకు 3:17వ వచనమైయున్నది. పౌలు ఈలాగు వ్రాసెను, "మాటచేతగాని, క్రియచేతగాని, మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును *ఆయన పేరట* చేయుడి" (నొక్కి చెప్పింది నాది).

యేసు అధికారము క్రిందకు ఏమేమి వచ్చునో గమనింపుము. "ఏమి చేసినను" అను పదము *pan* ("all") అను గ్రీకు పదము యొక్క అనువాదమైయున్నది. పౌలు యేమి చెప్పుచున్నాడనగా, సంఘములో మనము చేయు సమస్తమును యేసు అధికారముచే జరుపబడవలెను. ఇక్కడ అనువాదము చేయబడిన పదము *"మీరేమి చేసినను"* అని తర్జుమా చేయవచ్చు. ఆచరణలో మన విశ్వాసమునకు సంబంధించినదని మనము పరిగణించునది

ఏదైనను యేసు అధికారమునకు లోబడవలెను.

మనము “మాటచేతగాని, క్రియాచేతగాని” చేయు సమస్తము అని పౌలు చెప్పెను. యేసు అధికారమునుబట్టి చేయవలెను. ఆయన “సమస్తము” అను పదమును నొక్కిచెప్పుటకు మరియొక్కసారి చెప్పెను. మనమేమి చేసినను, క్రియచేతగాని లేదా మాటచేతగాని, “ప్రభువైన యేసు క్రీస్తు పేరట” జరుపబడవలెను.[6]

కొలస్సీ పత్రికయంతటట యేసు యొక్క ప్రధానత్వము (preeminence) పై పౌలు దృష్టిని కేంద్రీకరించెను. సాధారణముగా సృష్టియందు మరియు సంఘమునకు శిరస్సుగా (కొలస్సీయులకు 1:15–20). పౌలు తన దృష్టిని ఇతర విశ్వాస పద్ధతులపై, ప్రత్యేకించి మానవ తత్వ జ్ఞానము మరియు మోషే ధర్మశాస్త్రము నందు కాక యేసు అధికారమునకు అంకితము చేసెను (కొలస్సీయులకు 2:8–23). క్రీస్తు యొక్క శ్రేష్ఠత్వమునకు గల కారణములు కొలస్సీయులకు 2:12 నందు పేర్కొనబడెను, అక్కడ పౌలు క్రైస్తవులకు ఈ విధముగా జ్ఞాపకము చేయుచున్నాడు “మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి.” ఈ సత్యము యొక్క వెలుగులో, వారు నూతన ప్రజలుగా జీవించవలెను మరియు అబద్ధ బోధకులు వారిని ప్రక్క త్రోవకు నడిపింపకుండునట్టు చూచు కొనవలెను (కొలస్సీయులకు 3:1–11).

## ముగింపు

కొలస్సీయులకు 3:17 ప్రకారము, క్రైస్తవ జీవితానికి సంబంధించిన *సమస్త* సంగతులు – ఆరాధనయైనను లేదా బజారులో జనులను కలిసికొనుటయైనను – “ప్రభువైన యేసు నామమున” జరుపబడవలెను. అందుచేత, మనము చేయు ఏ పనియైనను తప్పక యేసు అధికారమునుబట్టి జరిగించవలెను.

---

సూచనలు

[1]పూర్వపు ప్రపంచములో విశ్వాసపు క్రమ పద్ధతి మరియు జీవన శైలిగల ప్రజలు కేవలము క్రైస్తవులు మాత్రమే కాదు. తన జీవన శైలిలో ప్రవేశించుటకు బాప్తిస్మము అవసరమైయున్న ఏకైక గుంపు వారు మాత్రమే కాదు. క్రైస్తవ బోధను మరియు బాప్తిస్మమును భిన్నమైనదిగా చేసినది ఏమైయున్నదనగా, అది యేసు అధికారమై యున్నది. [2]యూదుల యొక్క ఆహార నియమములు అన్యులనుండి (యూదేతరులు) యూదులను వేరు చేయును. నియమబద్ధమైన యూదులు కేవలము కోషర్ ఆహారమునే తిందురు. [3]తమ తమ భాషలలో మాట్లాడు సామర్థ్యము ప్రత్యేకముగా పరిశుద్ధాత్మ కలిగించును. అందువలన మానవుడు తాను ఇదివరకు చదువని భాషను మాట్లాడగలుగుచున్నాడు. [4]చూడు ఎఫెసీయులకు 4:17–24, ఈ సిద్ధాంతపరమైన ప్రతివాదనకు తరువాత 4:25–5:20వ వచనాలు ప్రత్యేకమైన అన్వయింపు కొరకై చదువుము. [5]ప్రార్థనను గూర్చి పౌలు చెప్పినది మనలను ఆశ్చర్యమునకు గురిచేయును. యేసు తన శిష్యులకు తన నామమున తండ్రికి వారు విన్నవింతురని చెప్పెను: “మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును” (యోహాను 14:13, 14). [6]అపొస్తలుల కార్యములు 4:10 వచనంనకు సమాంతరమైనది కొలస్సీయులకు 3:17 వచనమైయున్నది. ఈ రెండు వచనాలు “యేసు నామము (అధికారము)చే” ప్రజలు జీవించవలెనను సత్యమును తెలుపుచున్నవి. కొలొస్సీ పత్రిక క్రైస్తవులకు వ్రాయబడి యుంటుండగా అపొస్తలుల కార్యములు గ్రంథములోని నిర్వచనము అవిశ్వాసులకు తెలియజేసెను; అయితే ప్రజలందరు యేసు అధికారమును బట్టి జీవించవలెనని దేవుడు ఉద్దేశించెననుది మరల ఋజువు చేయుచున్నది.